# 24th International Women's Day celebrations

తేది:08.03.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వర్శిటీ మహిళా సెల్ కోఆర్డినేటర్ డా.జయలలిత, డిప్యూటీ కోఆర్డినేటర్ డా.ఎస్.హేమలతల ఆధ్వర్యంలో ఎమెనో భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి వర్శిటీ ప్రథమ మహిళ శ్రీమతి నమత్రా యెడ్ల గారు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్ గారు మాట్లాడుతూ...స్త్రీలు బాల్యదశ నుంచే అన్ని విషయాలలోనూ చొరవతో ముందుకువెళ్తూ ప్రత్యేకతను చాటుకుని మార్గదర్శకులుగా ఉండాలి అని అన్నారు. అన్ని రంగాలలో స్త్రీలు ఉన్నత స్థానాలను అధిరోహించి భావితర స్త్రీలకు మార్గదర్శకంగా నిలవాలని కోరారు. ఇంటిలో స్త్రీ పురుషులు ఒకరినొకరు గౌరవించుకుంటూ క్రమశిక్షణతో మెలిగినట్లైతే సమాజంలో కూడా స్త్రీ పురుషులిద్దరిని గౌరవిస్తారని, ముందు మన కుటుంబం నుంచే స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం ఉండపకపోవడం ప్రారంభంకావాలని అన్నారు. ద్రావిడవిశ్వవిద్యాలయంలోస్త్రీ పరుషులు, బాల బాలికలు ఎటువంటి వ్యత్యాసం లేకుండా ఒకరినొకరు తమ భావాలను గౌవించుకోవాలి ఈ సందర్భంగా కోరారు. స్త్రీలు తమ సొంత వ్యక్తిత్వాన్ని కలిగి వుండాలని, అదేవిధంగా ఆ వ్యక్తిత్వాన్ని కాపాడుకునే ధైర్య సాహసాలు కూడా స్త్రీలకు అవసరమని అన్నారు. ప్రతి స్త్రీ తన జీవితం పట్ల తనకు సొంత అభిప్రాయాన్ని కలిగివుండి తదనుగుణంగా జీవితాన్ని మలుచుకోవడం మంచిదన్నారు. ఇతర దేశాలలో స్త్రీలకు వున్న స్వాతంత్ర్యాన్ని, అధికారాన్ని , హక్కులను ఉదహరిస్తూ జపాన్ దేశంలో స్త్రీలకు చాలా రకాలుగా ప్రభుత్వం హక్కులను కల్పిస్తోందన్నారు. అయితే తదనుగుణంగా ఆ దేశంలో గృహహింస కూడా ఎక్కువగా నమోదు అవుతుండటం ఇబ్బందికరంగా పరిణమిస్తోందని అన్నారు.

అధ్యక్షత వహించిన నమ్రత యెడ్లగారు మాట్లాడుతూ... ఈనాడు స్త్రీలు చదువుకోవడానికి వారి తల్లిదండ్రుల నుంచి, సమాజం నుంచి ఎటువంటి వ్యతిరేఖ భావన లేకపోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ పరిస్థితి రావడానికి గతంలో ఎంతో మంది స్త్రీవాద రచయిత్రులు తమ రచనల ద్వారా సమాజంలో మార్పులు తీసుకొస్తే అనేక ఉద్యమాల ద్వారా స్త్రీవాదులు నేడు స్త్రీ సమానత్వానికి సరైన బాటలు వేయడమే కారణం అన్నారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన కన్నడ స్త్రీవాద రచయిత్రి, విమర్శకురాలు డా.ఎమ్.ఎస్.ఆశాదేవి మాట్లాడుతూ... స్త్రీవాదం యొక్క ముఖ్య ఉద్దేశం స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం కోరుకోవడం ప్రధానమైన అంశమన్నారు. స్త్రీలు ఆత్మస్థైర్యం కలిగి, తమలో అంతర్లీనంగా ఉన్న కళను గుర్తించి ఆ కళను సమాజంలో గుర్తింపు పొందడానికి తగినంత మలుచుకొని భావితర స్త్రీలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే, పురుషులతో సమానంగా జీవించాలంటే సమాజంలోని మనోభావాలు మారాలే గానీ ఎలాంటి

చట్టాలు తీసుకువచ్చిన పనికిరాదని చెప్పారు. స్త్రీవాదం అనేది కేవలం 60 సంవత్సరాల క్రితం ఆరంభమైంది కాదని, ఇది రామాయణ రచనా కాలం నుంచి వున్న సమస్యే అని తెలిపారు. పురాణాలలోని స్త్రీ పాత్రలను కొత్త కోణంలో స్త్రీవాద దృక్పథంతో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ తెలుగు స్త్రీవాద రచయిత్రి డా.పి.ఎన్.మల్లేశ్వరి గారు మాట్లాడుతూ… ప్రస్తుత కాలంలో స్త్రీ పురుషుడితో పాటు సమానత్వ దిశగా వెళ్తున్నారని అన్నారు. తిక్కన తన రచనలో ద్రౌపది పాత్ర ద్వారా స్త్రీ ఆత్మాభిమానాన్ని ఆవిష్కరించిన తీరును వివరించారు. 13వ శతాబ్దం నాడే తాళ్ళపాక తిమ్మక్క బహుభార్యత్వం కలిగినటువంటి సమాజాన్ని వ్యతిరేఖించిందన్నారు. 1950 తరువాత ప్రపంచంలోనూ, భారతదేశంలోనూ స్త్రీ వివక్షపై తిరుగుబాటు మొదలైందని అన్నారు. కన్యాశుల్కం ఉన్న సమయంలోనూ వరకట్నం వచ్చిన తరువాత స్త్రీ వ్యధ యధాతథంగా ఉందే తప్ప ఎటువంటి మార్పు కనపడలేదని అన్నారు. 1980 తరువాత స్త్రీవాదాన్ని అనేక సాహిత్య ప్రక్రియల ద్వారా వెలుగెత్తి చాటుతూ పురుషాధిక్యాన్ని ఎండగడుతూ సమసమాజ స్థాపనకు అనేక మంది సాహితీవేత్తలు స్త్రీవాద రచయిత్రులు ఒక ఉద్యమంగా చేపట్టి ఫలితాలన్ని సాధించగలుగుతన్నారని అన్నారు. నేటికీ సమాజంలో స్త్రీపై వివక్ష ఉన్నదని చెప్పడానికి భ్రూణ హత్యలే సాక్ష్యం అన్నారు. నేటికి కూడా స్త్రీలు బయటి పనులు చేయడానికి సుముఖత చూపడంలేదని, ఇటువంటి కారణాల వలనే ఇంకా పురుషులు తమ ఆధిక్యాన్ని చాటుకుంటున్నారని, ఈ అవకాశాన్ని స్త్రీలే ఇస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలైన అమ్మాయిలు, అబ్బాయిలను వేరుచేసి పెంచడంలోనే వ్యత్యాసం ఉంటుందని అన్నారు. భజరంగ్‌దళ్ వారు చేసే బలవంతపు పెళ్ళిళ్ళ పద్ధతిని ఈమె వ్యతిరేఖించారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచలయ్య గారు స్త్రీ సమానత్వం గురించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ వ్యవస్థ ఏర్పడటానికి కారణాలను, కుటుంబవ్యవస్థలో వున్న సౌలభ్యాన్ని తెలియజేస్తూ… ఆనాటినుంచి ఈ నాటి వరకు సమాజంలో, కుటుంబంలో ్ఞస్త్రీ యొక్క ప్రాధాన్యతను, ప్రత్యేకతను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.


Dr. P.N. Malleswari
Feminist Writer


DRAVIDIAN UNIVERSITY
Andhra Pradesh
Prof. Sudhakar VEDLA
International Women
Celebrations -2019
Guests of Eminence
Dr.M.S.Ashadevi
Eminent Writer and Critic
Dr.P.N.Malleswari
Well-Known Feminist Writer
Dr.S.Hemalatha
Dravidian University
Prof. S. Panchalaiah
Prof. Sudhakar VEDLA
Mrs. Namratha
Dr. M.S. Asha Devi


DRAVIDIAN UNIVERSITY
Women's Cell
International Women's Day Celebrations -2019
President
Mrs.Namratha YEDLA, M.Sc (Bio-Technology)
Theme: Balance for Better
Venue : Seminar Hall, Emeneau House
Chief Guest
Prof. Sudhakar YEDLA
Guests of Eminence
Dr.M.S.Ashadevi
Eminent Writer and Critic
Dr.P.N.Malleswari
Well-Known Feminist Writer
Dr.S.Hemalatha
Prof. Sudhakar YEDLA
Mrs. Namratha YEDLA
Dr. M.S. Asha Devi


Women's Cell
President
Prof. Sudhakar YEDLA
Mrs. Namratha YEDLA
Dr. M.S. Asha Devi


DRAVIDIAN UNIVERSITY
Andhra Pradesh
President
8th March 2019
and Girl Students
Prof. S. Penchalaiah
Prof. Sudhakar YEDLA
Mrs. Namratha YEDLA